# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 01 జూన్, 2025 | పేజీలు :06


## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు



మెయిన్‌లో...

# రాజన్న గోశాలలో 20 కోడెలు మృతి



* క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన కలెక్టర్
* బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో ఉన్న రాజన్న గోశాలలో కోడెల మృత్యువాత కలకలం రేపుతోంది. ఇప్పటికి సుమారు 20కి పైగా కోడెలు మృత్యువాత పడినట్లు సమాచారం. గోశాలలో అధికారుల పనితీరుపై పలు ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా గోశాలను తనిఖీ చేశారు. కోడెల స్థితిగతులను చూసి వెంటనే వెటర్నరి వైద్య బృందాన్ని గోశాలకు తరలించి మిగిలిన గోవులను తగిన వైద్యం అందిస్తున్నట్లు కలెక్టర్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన మొక్కు కోడె మొక్కు భక్తులు చెల్లించే కోడెలకు ఇలాంటి దుస్థితి రావడం బాధాకరం. దీనిపై అధికార స్థాయిలో పూర్తి స్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కోడెల మరణాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. గోశాలలో మౌళిక సదుపాయాల లేమి, పోషకాహార లోపం వంటి అంశాలపై అధికారులను నిలదీశారు. విచారణ నివేదిక అందిన తరువాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం గోశాలలో పరిస్థితి ఉద్విగ్నంగా ఉండగా భక్తులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సోన్:**సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. వర్షాలతో తడిసిన ధాన్యంను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు.కల్లాల్లో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మార గంగారెడ్డి, హరీష్ రెడ్డి, నర్సయ్య, సవీన్, గంగాధర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఒసి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండలం గన్నారంకు చెందిన అంకం రాజమణి వెన్నునొప్పి తీవ్ర సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరగా వైద్యానికి అయ్యే ఖర్చు వారి వద్ద లేకపోవటంతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని రాజమణి అల్లుళ్లు భాస్కర్, శ్రీనివాస్ కలిసారు. నిరుపేద కుటుంబం కావటంతో వైద్యం చేయించుకొనుటకు డబ్బులు లేకపోవటంతో ఎమ్మెల్యే ఐదు లక్షల ఎల్‌ఓసీని ఇవ్వటం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



# బాధిత కుటుంబానికి విప్ అడ్లూరి పరామర్శ

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ధర్మపురి ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ అక్కెనపల్లి సునీల్ కుమార్ కుటుంబాన్ని శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్ నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న విప్ లక్ష్మణ్ కుమార్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ప్రపంచ పొగాకు దినోత్సవం అవగాహన ర్యాలీ



ప్రజాపక్షం/జమ్మికుంట: జమ్మికుంటలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు పర్యవేక్షణలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాల వైద్య సిబ్బంది పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ధూమ పానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను, పొగాకు జీవితమే కాకుండా కుటుంబాలను చిన్నా భిన్నం చేస్తుందంటూ ప్రజలకు అవగాహన కల్పిం చారు. ర్యాలీలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్స్ సంధ్యారాణి, చందన, మహోన్నత పటేల్, పరహానుద్దీన్, హిమ బిందు, సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూప ర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, కుసుమ కుమారి, సదానందం, ఆరోగ్యశాఖ సిబ్బంది నరేందర్, సరళ, వనజ, సావిత్రి, సాజిదా పర్వీన్, రాధా, ఆశ కార్యక ర్తలు తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం కోసం 30 లోగా దరఖాస్తు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యా ర్థులు జూన్ 30లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసి జూలై 31 లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమ ర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ రంగా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరె క్టర్ అండ్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు పేద మైనార్టీస్ విద్యార్థులు విదేశీ యూనివర్సిటీ లలో చదువుటకు ఇంజనీ రింగ్‌లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు, పిజిలో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు 2025 జన వరి 1 నుండి 2025 జూన్ 30 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ తీసుకొన్న మైనార్టీస్ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్ సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం మంజూరు కొరకై ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలి పారు. ధరఖాస్తుదారుని కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని, అమెరికా, యు.కె., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని, మిగతా అర్హత వివరాలకు వెబ్సైట్ చూడాలని, www.telanganaepass.cgg.gov.in లో జూన్ 30 లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసు కొని, సంబందిత సర్టిఫికెట్స్ మూడు జతల జిరాక్స్ ప్రతులతో జూలై 31తేది సాయంత్రం 5 గంటల లోగా జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ, పెద్ద పల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాపక్షం/మల్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండలం పోతారం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం విద్యుత్ సరఫరా ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు నిలిపి వేయనున్నట్లు ఏ ఈ శ్రీనివాస్ పత్రిక ప్రకటనలోతెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండలం లోని షాపూర్ గ్రామానికి చెందిన నీరడి శిరీష అనారోగ్యంతో బాధపడుతుంది.ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూ రైన 20 వేల చెక్కును శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్ బాధితురాలికి అంద జేశారు.నాగరాజు,సంతోష్, భోజన్న పాల్గొన్నారు.

## పొగాకు నిర్మూలనకు కృషి చేయాలి




ప్రజాపక్షం/కొత్తపల్లి: పొగాకు నిర్మూలనకు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి వెంక టేష్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్మికులకు అవగా హన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలంలోని సీతారాంపూ ర్‌లో గల జిల్లా సెంట్రింగ్ ఓనర్స్ సొసైటీ భవనంలో చట్టాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పొగాకు వాడకం వల్ల ఏర్పడే అనారోగ్య సమ స్యల గురించి పొగాకు వాడడం వల్ల ప్రతి సంవత్సరం క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిపోతుందని, క్యాన్సర్‌కు పొగాకు వాడటం ఒక ముఖ్య కారణమని తెలిపారు. బహిరంగంగా పొగత్రాగడం నేరమని జరిమానా విధించే అవకాశం ఉందని, మైనర్లకు పొగాకు ఉత్ప త్తులు అమ్మడం నేరమని తెలియజేశారు. కార్యక్ర మంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హాజరైన కార్మికులతో పొగాకు వాడడం నిర్మూలిం చుట కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏ విధ మైన చట్టపరమైన సమస్య తలెత్తినా న్యాయసేవాధి కార సంస్థను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జేఏసీ అధ్యక్షుడు కన్నం లక్ష్మణ్, వివిధ సంఘాల అధ్యక్షులు నారాయణ, మీస రాజయ్య, వివిధ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రూ. 40 వేల జరిమానా



ప్రజాపక్షం/ముత్తారం: నాటు సారా తయారు చేసినా.. విక్ర యించినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని మంథని ఎక్సైజ్ సీఐ రాకేష్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ హెచ్చరిం చారు.మల్హర్ రావు మండలం అడ్వాలపల్లి (గాదంపల్లి) గ్రామా నికి చెందిన బానోతు రాజశేఖర్ బైండోవర్ కేసును ఉల్లంఘించినందుకు వారికి 40,000 వేల రూపా యల జరిమానా విధించడం జరిగిందని ఎక్సైజ్ సిఐ రాకేష్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ తెలి పారు. బానోతు రాజశేఖర్ అనే వ్యక్తి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం అడ్వలపల్లి (గాదంపల్లి) గ్రామాల నుండి పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి,అడవి శ్రీరాంపూర్ గ్రామాలకు నాటు సార రవాణా చేస్తూ పలుమార్లు పట్టుబడిన అతనిపై కేసు నమోదు చేసి, రాజశేఖర్ ను ముత్తారం మండల తాసిల్దార్ ఎదుట ఒక సంవత్సరం కాలం పాటు ఒక లక్ష రూపా యలకు పూచికపై బైండోవర్ చేయగా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ నాటు సారాయి రవాణా కేసులో పట్టుబడినందుకు రాజశేఖర్ పై 40 వేల రూపాయల జరిమానాను విధిం చడం జరిగిందన్నారు. ఆ జరిమానా శుక్రవారం రాజ శేఖర్ తో కట్టించడం జరిగిందన్నారు. ఒక లక్ష రూపా యలు జరిమానా విధించడం కోసం బైండోవర్ చేయడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ రాకేష్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ అన్నారు.

## అహల్యాబాయి హోల్కర్ జయంతి సందర్భంగా బిజెపి ర్యాలీ



ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి: మహా రాణి అహల్య బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకుని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ నుంచి కరీంనగర్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన బిజెపి నాయకులు మాజీ మేయర్ సునీల్‌రావు మహారాణి అహల్య బాయి జయంతి సందర్భంగా వారికి నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. అహల్యాబాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు. అహల్యాబాయి 1767 నుంచి 1795 వరకు 28 సంవత్సరాలు మాల్వాను పాలించార న్నారు. తన పాలనలో 70 సంవత్సరాల జీవితంలో కాశీ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశమంతటా అనేక దేవాలయాలు, సత్రాలు, ధార్మిక కేంద్రాలు, చారిత్రక కట్టడాలను దాదాపుగా 157 పుణ్యతీర్థాలలో ప్రసిద్ధి క్షేత్రాలలో కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత సాధించారన్నారు. ఆక్రమణదారులచే ధ్వంసం చేయ బడిన అనేక ఆలయాలను పునరుద్ధరించారని, అందులో ముఖ్యంగా కాశీ విశ్వేశ్వర ఆలయం, సోమ నాథ్, కేదార్‌నాథ్, గయా, ప్రయాగ, శ్రీశైలం, రామే శ్వరం, పూరి జగన్నాథ్, బద్రీనాథ్, నాసిక్ లాంటి అనేక పుణ్యక్షేత్రాలతో పాటు అనేక దేవాలయాలు పునర్నించినప్పటికీ మహారాణి అహల్యాబాయి ఆదర్శ మైన నిరాడంబరమైన వ్యక్తిగత జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మి నారాయణ, సీనియర్ నాయకులు కన్నెబోయిన ఓదెలు, మాజీ ఎంపిపి వాసాల రమేష్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శేటి సంపత్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, పుప్పాల రఘు, దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, రాపర్తి ప్రసాద్, జాడి బాల్‌రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, దుబాల శ్రీనివాస్, బండ రమణారెడ్డి, లడ్డు ముందడా, శ్రీనివాస్, ఉగులే సుధాకర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బండ సుమ, శిల్పావేదం, గాయత్రి, గాజుల స్వప్న తదితరులున్నారు.

## 3 నుంచి 17 వరకు రెవెన్యూ సదస్సులు

ప్రజాపక్షం/కొత్తపల్లి: జూన్ 3 నుంచి 17 వరకు కొత్తపల్లి మండ లంలోని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తహసీ ల్దార్ ఆర్.వెంకటలక్ష్మి తెలిపారు. 3న ఆసిఫ్‌నగర్, 4న రేకుర్తి, 5న ఎలగందల్, 6న కమాన్‌పూర్, 9న చింతకుంట, 10న కొత్తపల్లి, 11న ఖాజీపూర్, 12న మల్లాపూర్, లక్ష్మీపూర్, 13న సీతారాం పూర్, 16న నాగుల మల్యాల, 17న బద్దిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సదస్సులు ఉంటాయని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## కుంటను తలపిస్తున్న రోడ్డు

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల కుమ్మరి పల్లి నుండి కాసర్ల గడ్డ బస్టాండ్ కి వచ్చే రహదారి చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు నిలిచి కుంటను తలపించేలా వర్షపు నీరు ఇలా నిల్వ ఉంటోంది. దీంతో ఆ కాలనీ వాసులు రహదారిపై నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. అలాగే దారి గుండా వాహనాలు వచ్చినప్పుడు ఆ నీరు సమీపంలోని ఇళ్లల్లోకి వెళ్తున్నాయి.ఈ సమస్యను పలుమార్లు అధి కారుల దృష్టికి తీసుకెళ్లినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అధి కారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని అవార్డు ప్రజలు కోరుతున్నారు.

## ఎస్‌పికి సన్మానం

ప్రజా పక్షం/మల్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండ గట్టు ఆంజనేయ స్వామి పెద్ద జయంతి ఉత్సవాలు జిల్లా స్థాయిలో అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో విజయవంతం చేసినందుకు ఆలయ ఈవో శ్రీకాంత రావు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ,శాలువాతో సత్క రించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఈవో శ్రీకాంత రావు, సూపరిండెంట్ సునీల్ కుమార్, పాల్గొన్నారు.

## నేర విచారణ నిరూపణ సమర్థవంతంగా చేయాలి

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: పెండింగ్, ప్రస్తుత కేసుల పురోగతిపై విశ్లేషణ చేయడంతో పాటుగా, జిల్లాలో నమోదైనా నేరాల వివరాలు, నేరాల నివారణకు అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలపై జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యా లయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. నేర విచా రణ నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితు లకు శిక్షలు పడే అవకాశం ఉంటుందని, పెండింగ్‌లో ఉన్న కేసు లపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదే శించారు. సుదీర్ఘంగా ఉన్న కేసులపై సబ్ డివిజన్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు తరచూ రివ్యూ చేస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి అధికారులంతా కృషి చేయాలన్నారు. దొంగతనాలు జరగకుండా గ్రామాల్లో పట్టణాల్లో రద్దీగల ప్రాంతాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, దొంగతనం కేసులలో నిందితులను పట్టుకో వడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ దర్యాప్తు చేపట్టాల న్నారు. జిల్లాలో తరచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కఠినంగా వ్యవహరించాలని జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్ పై నిఘా కఠినతరం చేసి తరచు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్ప టికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవా లని గోవులు అక్రమ రవాణా గోవధ నివారించేందుకు జిల్లా సరిహ ద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెక్‌పో స్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రతివాహనాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలం సందర్భంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వాగులు వంకలు వద్ద ప్రజలు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు, ఆర్ఐలు, ఎస్ ఐలు, ఐటీ కోర్‌సిబ్బంది పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జూన్ 16 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.202526 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్( రెసిడెన్షియల్ & నాన్ రెసిడెన్షియల్) క్రింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో (70) సీట్లు, 5వ, తరగతి ( రెసిడెన్షియల్) లో (73) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 16 తో ముగుస్తుందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. లాటరీ పద్ధతిన, రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, సమీకృత కలెక్టరేట్‌లో లభిస్తుందని, దరఖాస్తులను తగు ధృవీకరణ పత్రాలతో కులం, ఆదాయం, నివాసం, రేషన్ కార్డ్, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, పాఠశాల నుంచి గత సంవత్సరము మార్కుల జాబితా జిరాక్స్ కాపీలు, జనన తేదీ ధ్రువీకరణ పత్రం , ఆధార్ కార్డ్ పత్రాలతో జూన్ 16 సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయం లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. 2019 జూన్ 1వ తేది నుండి 2020 మే 31 తేది మధ్య జన్మించినవారు వారు మాత్రమే అర్హులు అని, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశ అర్హత ఉంటుందని, మిగిలిన వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, పెద్దపల్లి నందు ఫోన్ నెంబర్ 9014327045 నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

## ధూమపానం వల్ల కలిగే సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచాలి




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్** : ప్రపంచ ధూమపానం వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని శనివారం రోజున స్థానిక ఐడిఓసి కార్యాలయం నుండి ఐఎంఏ హాల్ వరకు ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం మే 31 వ తేదీన ధూమపానం వ్యతిరేక దినోత్సవం జరుపబడుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఈ దినాన్ని ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం – ధూమపానం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, ధూమపాన వ్యసనాన్ని వదిలేసేందుకు ప్రోత్సహించడం. ధూమపానం అనేది కేవలం ఒక అలవాటు కాదు, అది మన ఆరోగ్యాన్ని నాశనం చేసే ఒక మానసిక, శారీరక బానిసత్వం అని అన్నారు. జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.... ధూమపానంతో కలిగే నష్టాల గురించి వైద్య సిబ్బంది ప్రతి గ్రామాలలో పట్టణాలలో ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని, ధూమపానం బానిసత్వం కాకుండా చూడాలని అన్నారు.ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సీడీ డాక్టర్ అర్చన మాట్లాడుతూ... సిగరెట్, గుట్కా, బీడీ వంటి పదార్థాల్లో నికోటిన్ అనే విషపదార్థాలు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులలో క్యాన్సర్, హార్ట్ అటాక్, స్ట్రోక్, నోటి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయి. పాసివ్ స్మోకింగ్ వల్ల ధూమపానం చేయనివారు ధూమపానం సేవించే వారి పక్కన ఉన్న వారు కూడా బలవుతుంటారు అని ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు. ధూమపానం వ్యసనానికి బానిస అయిన సమాజం మన దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ వ్యసనంతో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం ఎంత అవగాహన కల్పించినా, ఇంకా ఈ వ్యసనం నుండి బయటపడలేని వారు అనేకమంది ఉన్నారన్నారు. అనంతరం ఐఎంఏ హాల్లో జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచే విధంగా ఆరోగ్య సిబ్బంది కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ అర్చన, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ కోటగిరి సుధీర్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, డిపిఓ రవీందర్, ఏఎంఓ సత్యనారాయణ, ఆరోగ్య విస్తీర్ణం అధికారులు శ్రీధర్, రాజేశం, ఎన్.సి.డి కోఆర్డినేటర్ మురళీధర్, శ్యామ్, హెల్త్ ఎడ్యుకేటర్ కటుకం భూమేశ్వర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత గిరిజన ఆదివాసీ జెఏసి కరపత్రం ఆవిష్కరణ



**-ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి:** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో డాక్టర్ అంబేద్కర్ పేరున అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశ పెట్టి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు కుటుంబానికి రూ. 12 లక్షలు అందిస్తామని చెప్పిన హామీని స్థానిక సంస్థల ఎన్నికల ముందు అమలు చేస్తే కాంగ్రెస్ తో దోస్తీ చేస్తామని లేకుంటే కుస్తీ తప్పదని దళిత, గిరిజన, ఆదివాసీ జెఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంబేద్కర్ అభయ హస్తం సాధనకోసం జూన్ 26న హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు మధ్యాహ్నం 2 గంటల నుండి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శనివారం హైద్రాబాద్ ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొంకూరి సురేందర్ సన్ని, ముత్యపాగ నర్సింగ్ రావ్, సన్ని, కండెల వెంకటేష్, భాదన రఘు, పినపాటి రజని, మారుమళ్ళ మల్లేష్, జవ్వాజి వెంకటేష్ ప్రసాద్, బుల్లెట్ సుజీత్ రావణ్ మేకల, కొంగరీ ముఖేష్, దండు వినోద్ కుమార్, విజయ లక్ష్మీ , పినపాటి మధురిమ, మడిపల్లి మొగిలి, బోసెల్లి సురేష్, తగరం శ్రీనివాస్, జగన్నాథం శేఖర్, మడిపల్లి చరణ్ కుమార్, సిలుముల శ్రీనివాస్, కాంపెల్లి నవీన్, కందుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి క్రీడా వాలీబాల్ శిక్షణ శిబిరం



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ,జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రీడా వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం శనివారం తో ముగిసినట్లు వాలీబాల్ కోచ్ తాండ్ర పవన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజులపాటు జరిగిన శిక్షణ ,శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి అలాగే పట్టణం నుండి ఏడు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు గల 62 మంది బాల బాలికలు పాల్గొని 30 రోజులపాటు శిక్షణ పొందారు .శిక్షణ శిబిరం జరుగుతున్న అన్ని రోజులు నాకు సహకరించిన డి వై ఎస్ ఓ రవికుమార్ ,జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ గురిజాల బుచ్చిరెడ్డి ,పిల్లల తల్లిదండ్రులకి ,మార్నింగ్ వాకర్స్ కి ,ఆశ వర్కర్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .అనంతరం వేసవి శిబిరం పట్ల విద్యార్థులు తమ అభిప్రాయాలను ,మధురానుభూతులను పంచుకున్నారు. చక్కని శిబిరం ఏర్పాటుచేసిన జిల్లా యువజన క్రీడా శాఖ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ గురిజాల బుచ్చిరెడ్డి ,మండల వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మండల జగన్ ,వాలీబాల్ కోచ్ తాండ్ర పవన్ ,క్రీడాకారుల తల్లిదండ్రులు చెవుల మద్ది గంగాధర్ ,నేరెళ్ల మహేష్ ,కట్కూరి సతీష్ ,మార్నింగ్ వాకర్స్ కానిస్టేబుల్ తిరుపతి ,ఎనగందుల రమేష్ ,గణేష్ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బాలిక వైద్యం కోసం ఆర్థిక సహాయం

### రూ.లు 1.21 లక్షలు విరాళాలు అందించిన ఫేస్‌బుక్ మిత్రులు



**ప్రజాపక్షం/ధర్మపురి :** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద బాలిక వైద్యం కోసం సామాజిక (ఫేస్‌బుక్) మిత్రులు రూ.లు 1.21 లక్షలు విరాళాలు అందించి తమ దాతృత్వం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా దేవడ గ్రామానికి చెందిన చెనవేనవార్ సుభాష్, రేణుక దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉండగా పెద్ద కూతురు నిక్షిత(9) ఏడాది నుండి క్యాన్సర్ వ్యాదితో బాధపడుతుంది. సుభాష్ ఆటో ట్రాలీ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణ భారం అవుతున్న సుభాష్‌కు తన కూతురు వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయి. వీరి సమస్యను మిత్రుల ద్వారా తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికంట రమేష్ స్పందించి మే 4న ఫేస్‌బుక్‌లో పోస్టు చేసి సాయం అందించాలని కోరాడు. ఎన్నారైలు స్పందించి సుభాష్ బ్యాంక్ ఖాతాకు రూ.లు 1.21లక్షలువిరాళాలు పంపించారు. దాతల సాయంతో నిక్షితకు వైద్యం అందిస్తున్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** పేదలకు సొంతింటికల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య అన్నారు. శనివారం శంకరపట్నం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆ గ్రామాల ముఖ్య నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ సంధర్భంగా కాచాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్‌లు అందజేశారు. గద్దపాక, కన్నాపూర్, చింతగుట్ట, అంబాల్‌పూర్, కరీంపేట్ గ్రామాలలో భూమి పూజ చేసి అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ఖరీఫ్‌లో 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచినందుకు కృతజ్ఞతగా బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని చామనపల్లి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశవ్యాప్తంగా రైతు కుటుంబాలకు అండగా నిలిచినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. బిజెపి జిల్లా నాయకుడు దాసరి రమణారెడ్డి, మండల బిజెపి నాయకులు గాండ్ల గోపాల్, దూడం శ్రీనివాస్, పంది శ్రీనివాస్, మల్లెత్తుల దేవేందర్, ఆవుల సునీల్, దూడం రమేష్, గాండ్ల సంజీవ్, చింతల శంకరయ్య, బూతు అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస ఆవుల రాజు, వడ్లకొండ శ్రీనివాస్, వరి అజయ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం / వేములవాడ :** భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ రైతుల పక్షపాతి అని మరోసారి రుజువు చేశారని అన్నారు. పెట్టుబడి పెట్టిన ప్రతి రైతుకు 50శాతం లాభాలు వచ్చే విధంగా ప్రణాళికతో ఈ మద్దతు ధరలు పెంచినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి, మారం రాజేందర్, చొప్పరి కరుణాకర్, ముష్కం సంజీవ్, సింగరవేని హరీష్, బండ గోపాల్, మాజీ ఎంపిపి బండ మల్లేశం, సీనియర్ నాయకులు ఆది జలందర్, మందా రాజేందర్, గుమ్మడి శ్రీనివాస్, పల్లికొండ నారాయణ, చెట్టిపల్లి రవికిషోర్, సుంకరి నరేందర్, తోట శేఖర్, దానే తిరుపతి, జంగం వంశీ, వనపర్తి పరశురాం, సామోజి గౌతం, ఉప్పల గౌతం, చల్లా రమేష్, చింతకుంట గౌతం, అడ్డిక సంతోష్, నేదూరి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## సారంగాపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు.మండలంలోని తాండ్ర వైకుంఠాపూర్,కంకెట గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి,కోనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.రైతుల సమస్యలను తెలుసుకొని,వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు.రైస్ మిల్లుల్లో మ్యాచర్,తప్ప పేరుతో అధిక దోపిడీకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని,అన్నం పెట్టే రైతన్నలకు అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సంఘం యూనిట్ సభ్యులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మేనేజర్ సతీష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి నెలా పెన్షన్ తీసుకోవడానికి పెన్షనర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారికి ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. వినతికి సానుకూలంగా స్పందించిన మేనేజర్ జూన్ 2వ తేదీ నుండి పెన్షనర్ల కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సిబ్బందితో తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎం. జయదేవ అబ్రహం, ఎం. శివప్రసాద్ నాయర్, బి. నర్సయ్య, షేక్ మహబూబ్, కె. సునీల్ కుమార్, ఎం. సుభాష్, అన్వర్ అహ్మద్, కిషన్ కుమార్, డి. విస్తారు తదితరులు పాల్గొన్నారు.

## పొగతాగితే రోగాలొస్తాయి..




**ప్రజాపక్షం/సిర్పూర్‌టిః** పొగతాగితే రోగాలొస్తాయి ప్రాణాలూ పోతాయి.. అంటూ సిర్పూర్ టిలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపేందుకు శనివారంఅవగాహన ర్యాలీ నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి అజయ్ ఉల్లాం ర్యాలీలో పాల్గొని, పొగాకు వినియోగం వల్ల కలిగే భయంకరమైన పరిణామాలను వివరించారు. కోర్టు ఆవరణ నుంచి బస్ స్టాప్ వరకు సాగిన ర్యాలీలో న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు. జడ్జి అజయ్ ఉల్లాం మాట్లాడుతూ, పొగాకు అనేది కేవలం ఒక అలవాటు కాదని, అది ప్రాణాంతకమైన వ్యాధులకు దారి తీసే ఒక వ్యసనమని అన్నారు. న్యాయవాదులు కిషోర్ కుమార్, కళ్యాణ్, సిఐ ముత్యం రమేష్, ఎస్ఐ కమలాకర్ పాల్గొన్నారు.

## జెఎన్‌టియులో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు బిటెక్ సీట్లు

**ప్రజాపక్షం/మందమర్రి :** మంథనిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (జెఎన్‌టియు హెచ్)లో 2025, 26 విద్యా సంవత్సరానికి బిటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు సింగరేణి ఉద్యోగుల పిల్లల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, మైనింగ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లలో ఒక్కో బ్రాంచ్‌కు ముదేసి చొప్పున మొత్తం 36 సూపర్ న్యూమరరీ సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ సీట్లలో ఎగ్జిక్యూటివ్ పిల్లలకు 18, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు 18 సీట్లు కేటాయించబడ్డాయి. దరఖాస్తు చేయాలనుకునే విద్యార్థులు తప్పనిసరిగా 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ ఇఎపి సెట్‌లో అర్హత సాధించి ఉండాలి. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత నమూనాలో దరఖాస్తును అన్ని అవసరమైన సర్టిఫికెట్లతో జత చేసి జూన్ నెల 14వ తేదీలోగా జిఎం (హెచ్‌ఆర్‌డి) కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి



**ప్రజాపక్షం/ మంచిర్యాల :** కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ రోజురోజుకు మితిమీరిపోతోందని, దీనిని అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ నుండి ఇంజనీరింగ్, మెడిసిన్, లా, ఎంబిఎ వంటి కోర్సుల వరకు అబద్ధపు హామీలు ఇచ్చి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. కళాశాలలో ఒక ఫీజు, పిఆర్ఓ చెప్పిన ఫీజు మరొకటి ఉండటంతో విద్యార్థులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు డొనేషన్ల పేరుతో రూ. 5 లక్షల నుండి రూ. 15 లక్షల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నాయని, లా సెట్ పరీక్ష జరగకముందే కొన్ని కళాశాలల్లో సీట్లు అమ్ముకునే దందా మొదలైందని, మెడికల్ సీట్ల కోసం వెళ్తే లక్షల్లో ఫీజులు చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ డ్రమ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు వెంకట్, జాతీయ విద్యార్థి సమైక్య హైదరాబాద్ అధ్యక్షుడు హరీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేష్, నాయకులు రాకేష్, హరీష్, సాయి తేజ, శ్రీకాంత్, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కోసం దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/ నస్పూర్ :** 2025/ 26 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద 1, 5 తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 1వ తరగతికి (నాన్ రెసిడెన్షియల్ 91 సీట్లు), 5వ తరగతికి (రెసిడెన్షియల్ 92) సీట్లు కేటాయించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 3వ తేదీ నుండి 16వ తేదీ సాయంత్రం 5 గంటల లోపుగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో లభిస్తాయని తెలిపారు. కుటుంబంలో ఒకరికి మాత్రమ ఈ పథకం వరిస్తుందని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు జనన ధృవీకరణ పత్రం (1వ తరగతి అభ్యర్థులు జూన్ 1, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఉ ండాలి), మీ సేవ ద్వారా జారీ చేయబడిన కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, 3 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, పాఠశాల నుండి గత సంవత్సరం మార్కుల జాబితా నకలు ప్రతులు (5వ తరగతి అభ్యర్థులకు), అన్ని నకలు ప్రతులపై గెజిటెడ్ అధికారిచే ధృవీకరణ సంతకం చేయించాలని తెలిపారు.

## రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగులకు ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఇవ్వాలి




**ప్రజాపక్షం /మంచిర్యాల :** రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగులకు ఫుడ్ సెక్యూరిటీ కార్డులు (ఎఫ్ఎస్‌సి) ఇవ్వాలని ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. రాజయ్య డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవన్‌లో రిటైర్డ్ ఆర్‌టిసి సంఘం జిల్లా అధ్యక్షుడు జిసి మాణిక్యం అధ్యక్షతన జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, రిటైర్డ్ అయిన ఆర్‌టిసి ఉద్యోగులకు ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, విశ్రాంత ఉద్యోగులకు రావలసిన రిటైర్డ్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, ఆరోగ్యం బాగా లేని రిటైర్డ్ ఉద్యోగులు హైదరాబాద్‌లోని తార్నాక ఆసుపత్రికి వెళ్లడానికి సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సకల జనుల సమ్మె కాలానికి ఒప్పందం ప్రకారం ఆ కాలపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన ఆర్‌టిసి కార్మికులకు తార్నాక ఆసుపత్రిలో చికిత్స అందుబాటులో లేకపోతే, ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందించాలని ఆయన కోరారు. 2017 వేతన సవరణ బకాయిల డబ్బులు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ డబ్బులు విశ్రాంత ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని, ఆర్‌టిసి కో ఆపరేటివ్ సొసైటీలో సిసిఎస్ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన వడ్డీ డబ్బులు కూడా వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి రిటైర్డ్ కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పిఎల్ఎన్ రావు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, కెఎంఎస్ రెడ్డి, ఎస్ ఆనందం, ఎస్ బుచ్చిరెడ్డి, కనుకుట్ల రామచందర్, కెబి ముబారక్, ఎస్‌కె ఆస్గిర్, ఎన్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ఓరియంట్ సిమెంట్ ఎన్నికల్లో పోటీ



**ప్రజాపక్షం / కాసిపేట :** ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా పోటీ చేస్తానని అభ్యర్థి కొక్కిరాల సత్యపాల్ రావు స్పష్టం చేశారు. కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ (ఆదానీ) సిమెంట్ కంపెనీ ముందు శనివారం యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు, స్థానిక ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముగ్గురు ఎంఎల్‌ఏలు ప్రకటించిన అభ్యర్థి ఇటీవల బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వచ్చిన వ్యక్తి అని, ఇది పూర్తిగా కార్మికులకు సంబంధించిన ఎన్నికలని, పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. కార్మికులు, ఆదివాసీల మద్దతుతోనే తాను పోటీ చేస్తానని, పార్టీల ప్రమేయం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఓరియంట్ ఎన్నికల్లో మొత్తం ఐదు యూనియన్లకు అవకాశం ఉండగా, ఒక యూనియన్ అభ్యర్థి సతీష్ రెడ్డి తన యూనియన్ తరపున సత్యపాల్ రావుకు మద్దతు ప్రకటించారు. అలాగే, ఆదివాసీ సంఘాలు కూడా ఆదివాసీల తరపున సత్యపాల్ రావుకు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించాయి. బెల్లంపల్లిలో ముగ్గురు ఎంఎల్‌ఏలు గడ్డం వినోద్, గడ్డం వివేక్, వెడ్మ బొజ్జు సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థిని ప్రకటించడంపై సత్యపాల్ రావు మండిపడ్డారు. ఎంఎల్‌ఏలకు స్థానిక కార్మికుల సమస్యలపై ఎలాంటి అవగాహన లేదని, ఆ ముగ్గురు ఎంఎల్‌ఏలు ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అచ్యుత్ రావు, కృష్ణరావు, భీమిని మహేందర్, ధర్మరావు, జనార్ధన్, కనక రాజా, రొడ్డ కృష్ణన్న, కేశవరావు, కొమ్మల బాపు, మెరుగు శంకర్, జంగు పటేల్, సత్యనారాయణ, వేముల కృష్ణ, ఎనగందుల వెంకటేశ్, పర్వతి మల్లేశ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు అండగా నిలిచిన తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి



**ప్రజాపక్షం / జన్నారం :** ఒమన్ దేశం (మస్కట్)లోని ఒక ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంకు చెందిన ధనలక్ష్మికి తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆపన్నహస్తం అందించింది. ఆమెను స్వదేశానికి పంపడానికి స్పాన్సర్ నిరాకరిస్తున్న విషయాన్ని ధనలక్ష్మి తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలాజీ శ్రీనివాస్‌కు తెలియజేసింది. వెంటనే స్పందించిన శ్రీనివాస్ ఆసుపత్రి రిపోర్ట్‌లను సేకరించి ఇండియన్ ఎంబసికి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ధనలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఇండియన్ ఎంబసి, ఆమెను పంపిన లేబర్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ, స్పాన్సర్‌తో నిరంతరం సంప్రదింపులు జరిపారు. ధనలక్ష్మిని పంపడానికి ఆమె స్పాన్సర్ 1,22,000 (500 ఒమాని రియాల్స్) చెల్లించాలని ఇండియన్ ఎంబసిని డిమాండ్ చేయగా, ఆర్థికంగా బలహీనమైన ధనలక్ష్మి అంత డబ్బు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఎంబసి కార్యాలయంపై ఒత్తిడి పెరిగింది. అయితే, తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి చేసిన కృషి ఫలితంగా ఎలాంటి జరిమానా లేకుండా ధనలక్ష్మి స్వదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమన్న శ్రీనివాస్‌ను అభినందించారు.

## పొనకల్, బాదంపెల్లి బ్రిడ్జికి నిధులు మంజూరు

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలంలోని పొనకల్ నుండి పుట్టిగూడ మీదుగా బాదంపెల్లి వెళ్లే మార్గంలోని శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి నిర్మాణానికి ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ 1.54 కోట్లు మంజూరు చేయించారు. దీంతో పుట్టిగూడ, బాదంపెల్లి గ్రామాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క, ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, నాయకులు సయ్యద్ ఇసాక్, కస్తూరి భూమన్న, దాముక కర్ణాకర్, బెడద సత్తయ్య, పాదం రాకేష్, నాయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి

**ప్రజాపక్షం/ మంచిర్యాల టౌన్ :** మహిళా హక్కుల కోసం పోరాడిన అహల్యా బాయి హోల్కర్ సేవలు యువతకు ఆదర్శంగా నిలవాలని జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎఫ్సిఐ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన 300వ జయంతి కార్యక్రమంలో అహల్యా బాయి హోల్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ వెరబెల్లి, ఎనగందుల కృష్ణమూర్తి, జోగుల శ్రీదేవి, మాసు రజిని, పట్టి వెంకట కృష్ణ, పెద్దపల్లి పురుషోత్తం, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, స్వామి రెడ్డి, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి పాల్గొన్నారు.

## హోల్డు తొలగించడానికి డబ్బు డిమాండ్

**ప్రజాపక్షం / చెన్నూరు :** గత నాలుగేళ్లుగా చెన్నూరు సమీపంలోని బతుకమ్మ వాగు నుండి ఆన్‌లైన్ ద్వారా ఇసుక తరలిస్తున్న తన ట్రాక్టర్‌ను హోల్డులో ఉంచి మైనింగ్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎల్లక్కపేటకు చెందిన ఒల్లెపు రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన ట్రాక్టర్‌ను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ నిరసన తెలిపాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, గత రెండు రోజులుగా అకారణంగా తన ట్రాక్టర్‌ను హోల్డులో ఉంచారని, ఇసుక డిడిలు రాకుండా చేస్తున్నారని ఆరోపించాడు. తమ యూనియన్ అధ్యక్షుడి ద్వారా మైనింగ్ ఎడి రూ.5 వేలు డిమాండ్ చేస్తున్నారని వాపోయాడు. నిబంధనల ప్రకారం ఇసుక తరలిస్తున్న తమలాంటి వారిని మామూళ్ల కోసం ఇబ్బంది పెట్టడం సరికాదని, ఇప్పటికే తనకు 3,000 నష్టం వాటిల్లిందని రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు.

విషయం తెలుసుకున్న అధికారులు స్పందించి బాధితుడి ట్రాక్టర్‌ను హోల్డు నుండి తొలగించడంతో రాజ్ కుమార్ నిరసన విరమించాడు. అయితే, మైనింగ్ అధికారుల తీరుపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజా పక్షం/కాగజ్ నగర్ : తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంతేకాకుండా, తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి ఫ్యాక్స్ ద్వారా లేఖ కూడా పంపించినట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో పాల్గొని జైళ్లకు వెళ్లిన ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన కోరారు. వారికి పింఛన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులను ఘనంగా సన్మానించాలని కోరారు.

## అనాథలకు అండగా మాజీ ఎంఎల్‌సి



ప్రజాపక్షం / సిర్పూర్ టి : మండలంలోని అనాథ పిల్లలకు మాజీ ఎంఎల్‌సి ఫారుక్ హుస్సేన్ ఆపన్నహస్తం అందించారు. వివిధ దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఆయన, నిస్సహాయుల పట్ల తనకున్న మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ ముగ్గురు అనాథ పిల్లలకు కింటాళ్ల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు, ఒక్కొక్కరికి నాలుగు జతల వస్త్రాలు అందజేశారు. అంతేకాకుండా, వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని మంత్రి సీతక్కతో మాట్లాడి చొరవ తీసుకున్నారు. ఫారుక్ హుస్సేన్ చేసిన ఈ సహాయానికి పిల్లల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆర్థికంగానే కాకుండా ఆప్యాయతతో వారికి పెద్దదిక్కుగా నిలిచారని స్థానికులు కొనియాడారు. ఆయన చర్య అందరికీ ఆదర్శమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సికిందర్, రాజశేఖర్, షేక్ అహ్మద్ అయాజ్, ప్రసాద్, మునోవార్ అలీ, మాజీ వార్డు సభ్యులు హుస్సేన్, సియాసత్ స్టాఫ్ రిపోర్టర్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను సన్మానించిన పాత్రికేయులు..



ప్రజాపక్షం/ముధోల్ : ముధోల్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బిట్ల పెర్సిస్ ను మంగళవారం పాత్రికేయ మిత్రులు శాలువాతో ఘనంగా సన్మానించారు.పోలీసు సేవలను ప్రజలకు చేరవేసేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సునీల్, రమేష్, రాహుల్, దిగంబర్, విజయ్, నాగేష్, మహిళా కానిస్టేబుల్‌లు రాజమణి, విజేత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడటం సరికాదు..



ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : మాజీ మంత్రి,కాంగ్రెస్ నేత అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మతిభ్రమించి బీజేపీ నేత నిర్మల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై విమర్శలు చేయడం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసేమ్మ రాజు మండిపడ్డారు.జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో విజ్ఞులైన నిర్మల్ నియోజకవర్గ ప్రజలు సరైన తీర్పునిచ్చి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి రిటైర్మెంట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు.గత పదేళ్లలో మంత్రిగా పనిచేసి ప్రజల సొమ్మును బంధువులు,అనుచరులు దోచుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు అలివేలు మంగ,రాచకొండ సాగర్, ఒడిసెల అర్జున్, ముత్యం రెడ్డి, చంద్రకాంత్, పొన్నం నారాయణ గౌడ్, జమాల్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్,సుంకరి, బిట్లింగ్ నవీన్, సత్య నారాయణ, సాయి,మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు సుంకరి రాజేష్, గిల్లి విజయ్, జుట్టు దినేష్, ఈర్ల విజయ్, శ్రావణ్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నాయాబాది ఏరియాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం..



ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలోని నాయాబాది ఏరియాలో శనివారం నాడు జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిలా ఆదేశాలతో ఏఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో టౌన్ సీఐ గోపీనాథ్,ముగ్గురు ఎస్సైలు టీజీఎస్‌పి సిబ్బంది మొత్తం కలిసి 60 మంది పోలీస్ సిబ్బందితో సోదాలు చేసి,సరియైన పత్రాలు లేని 64(54 ద్విచక్ర,8 త్రిచక్ర,2 చతుర్ చక్ర) వాహనాలను సీజ్ చేసి అట్టి ఆరేయిలో ఉండే ముగ్గురు రౌడీ షీటర్స్,ఇద్దరు అనుమానితుల్ని విచారించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా బైంసా ఏఎస్పీ మాట్లాడుతూ బైంసా పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాల కట్టడి కొరకు పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించామని తెలిపారు.కాలనీల్లో,ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు.ముఖ్యంగా నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యం అని వాటిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,తెలియని మెసేజులను లింకులను ఓపెన్ చేయవద్దని,తమ పిల్లల యొక్క మొబైల్ ఫోన్ వినియోగమును తరచుగా పరిశీలిస్తూ ఉండాలని,జిల్లాలో గంజాయి తదితర మాదకద్రవాలను నిలువరించడం కోసం పోలీస్ వారు కృషి చేస్తున్నారని తెలిపారు.ఎక్కడైనా గంజాయి సేవిస్తున్నట్లు,విక్రయించినట్లు కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా,నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ కేసులు..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాలతో జిల్లాలోని అన్ని సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో పోలీసు అధికారులు ఎంఆర్వో,వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్,డెలివరీ రిజిస్టర్,బిల్ బుక్,తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్,ఫర్టిలైజర్ పరిశీలించారు.నకిలీ విత్తనాలు,కాలం చెల్లిన విత్తనాలు,కాలం చెల్లిన పురుగుమందులు,నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని,రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని,రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల మాట్లాడుతూ..నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కేసులు పెట్టటం జరుగును అని తెలియజేశారు.గ్రామాలలో విడి విత్తనాలు,ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సూచించారు.లేదా నెంబర్ 8712659599 కు సమాచారం అందించాలని సూచించారు.నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు అని,కష్టానికి తగిన ప్రతిఫలం పొందాలంటే లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలని సూచించారు.

## ప్రభుత్వ బడుల దశ మారాలి : జిల్లా విద్యాధికారి రామారావు..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ పట్టణంలో నారాయణ పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ శిబిరం లో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై ఎంతో బాధ్యత ఉందని,వారు ప్రభుత్వ పాఠశాలలలో నమోదు పెంచి బలోపేతం చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలోని వసతులు,సాకర్యాలు,విద్యాప్రగతి,సదుపాయాలు,ప్రోత్సాహకాలు,డిజిటల్ తరగతులు,కృత్రిమ మేధ,ఇంటరాక్టివ్,ఫ్లాట్ ప్యానెల్లు,క్షేత్ర పర్యటనలు,విజ్ఞాన విహార యాత్రలు,వివిధ రకాల క్రీడలు మొదలగు అంశాలను తల్లిదండ్రులకు తెలియజేసి,విద్యార్థులను ఆకర్షించాలన్నారు.అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు ముఖ్యంగా మేనేజ్మెంట్,అడ్మినిస్ట్రేషన్,అకడమిక్,ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే నాలుగు అంశాలపై పట్టు కలిగి ఉండాలన్నారు.ప్రతి ప్రధానోపాధ్యాయుడు గ్రామంలోని తల్లిదండ్రులతో,గ్రామ పెద్దలతో,విడిసి సభ్యులతో సహకార ధోరణిలో ఉంటూ,పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచే చర్యలను గురించి,విశ్లేషణ చేసి,వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.అందరూ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో అనగా తమ పాఠశాలలో నమోదు పెంచుతామని ప్రతిజ్ఞ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయకర్తలు నర్సయ్య,ప్రవీణ్ కుమార్ లు,డిఆర్పిలు మైసాజీ,పరమేశ్వర్,రాజశేఖర్,విజయ్ కుమార్ లు,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కే.జీ.బీ.వి ల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అంకం జయప్రకాష్..

ప్రజాపక్షం/సోన్ : తెలంగాణ చరిత్ర పరిశోధనలో ముఖ్య భూమిక పోషిస్తున్న తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ కు సోన్ మండలం లోని న్యూవెల్మల్ గ్రామస్తుడు అంకం జయప్రకాష్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.వారు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర పరిశోధనకు ప్రోత్సాహం ఇవ్వడం,చారిత్రక విశ్లేషణకు మార్గనిర్దేశం చేయడం,చరిత్ర రచనలోని వాస్తవాలను పరిరక్షించడం,తెలంగాణ చరిత్ర పై శాస్త్రీయ పరిశోధనను ప్రోత్సహిస్తూ,చరిత్ర రచనను వాస్తవ ఆధారంగా కొనసాగించడం,భిన్న మతాలు,జాతులు,సామాజిక వర్గాల చరిత్రను సమానంగా ప్రాధాన్యంతో పరిశీలిస్తూ,చరిత్ర రచనలో పక్షీకరణను నిరోధించడం చరిత్ర కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని అన్నారు.అదేసమయంలో చరిత్రను ప్రజలకు సరళంగా అందుబాటులోకి తేవడానికి కూడా టిహెచ్ సి కృషి చేస్తుందని.ప్రతీ సంవత్సరం రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో,కళాశాల సమావేశాల్లో పరిశోధకులు తమ పరిశోధన పత్రాలు సమర్పిస్తారు.భారతదేశంలోని ప్రముఖమైన చరిత్రకారుల సంఘమైన ఈ కాంగ్రెసుకు ప్రధాన కార్యదర్శిగా అంకం జయప్రకాష్ నియమితులు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పందుల బెడద నివారణకు అధికారుల హామీ..

ప్రజాపక్షం/దిలావర్పూర్ : దిలావర్పూర్ మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు పందుల పెంపకం వల్ల ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.డిఎల్పిఓ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ.పందుల పెంపకందారులు విచ్చలవిడిగా పందులను పెంచుతున్నందున ఎన్నో ఏళ్లుగా గ్రామస్తులు రోగాల బారినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ సమస్య క్లిష్టతరమవుతున్నందున,పందుల నివారణకు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని,పందుల యజమానులు సహకరించాలని ఆయన కోరారు.పందుల అమ్మకంతో ఆర్థికంగా బలహీనపడతామని యజమానులు ఆవేదన వ్యక్తం చేయగా,పందులను తరలించిన తర్వాత వారికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఆరోగ్య అధికారులు మాట్లాడుతూ,పందుల వల్ల ప్రజలు మలేరియా,డెంగ్యూ,పిల్లలకు మెదడువాపు వ్యాధులు వంటి అనేక వ్యాధుల బారిన పడి అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు.ఈ సమావేశంలో పందుల యజమానులు ఏడు రోజుల్లోగా పందులను పూర్తిగా తరలిస్తామని తమ సంతకాలతో కూడిన హామీ పత్రం రాసిచ్చారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ అరుణ రాణి,ఎంపీఓ గోవర్ధన్,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,నాయకులు పాల్తె అనిల్,దొడ్డికింది ముత్యం రెడ్డి,కోర్ద బక్కన్న,నడుకుడ పోశెట్టి,వసుల పవన్,కోడె నవీన్,అరుగుల రమణ,బొల్ల దయాకర్,సప్పల నర్సయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి మండల నూతన కార్యవర్గానికి సన్మానం..

ప్రజాపక్షం/బైంసా : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి అన్నారు.శనివారం బైంసా లోని ఎమ్మెల్యే నివాసంలో నూతనంగా ఎన్నికైనా బైంసా మండల బిజెపి బాధ్యులను సన్మానించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.మండల ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సట్ల సాయినాథ్,ఆకాష్,మండల ఉపాధ్యక్షులు గా ఎన్నికైనా మహేందర్, యోగేష్, మండల కార్యదర్శిగా ఎన్నికైన బాలాజీ పటేల్, సీనియర్ నాయకులు సత్య నారాయణ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభావంతుల ఎంపిక

ప్రజాపక్షం/మందమర్రి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మందమరి ఏరియాలోని వై. వెంకట రమణ అడిషనల్ జనరల్ మేనేజర్ ఇ అండ్ ఎం ఆఫీస్ ఉత్తమ అధికారిగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం చేతుల మీదుగా సెంట్రల్ ఫంక్షన్ ప్రకాశం స్టేడియం కొత్తగూడెంలో సన్మానంతో పాటు ప్రశంసా పత్రము అందుకోనున్నారు అలాగే మందమరి ఏరియా ఉత్తమ ఉద్యోగిగా టి. సునీల్ కుమార్ కోల్ కట్టర్ కెకె 5 గని కార్మికుడు సింగరేణి పాఠశాల గ్రౌండ్ లో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జీఎం జి. దేవేందర్ సన్మానము, ప్రశంస పత్రము అందజేయనున్నారు. ఉత్తమ అధికారిగా ఉత్తమ కార్మికునిగా ఎన్నిక కావడంతో వారు సంతోషాన్ని వెలిబుచ్చారు.

# కొనసాగుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ శతాబ్ది వేడుకలు



ప్రజాపక్షం / ఎడపల్లి :

ఎడపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ శతాబ్ది వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలు ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రొత్సహించడం లక్ష్యంగా నిర్వహించబడుతున్నాయని యోగా శిక్షకులు అశోక్, స్రవంతి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా శిక్షకులు ఆసనాలు ప్రాణాయామం, ధ్యానం వంటి వివిధ యోగా పద్ధతుల గురించి వివరించారు. గత నెల 27 నుంచి ఈ నెల 21 వరకు 25రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా యోగా యొక్క ఆరోగ్య ప్రయోజనాలు, శారీరక, మానసిక శ్రేయస్సుపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని, యోగా అనేది పురాతన భారతీయ సంప్రదాయం మనకు అందించిన అమూల్యమైన బహుమతి అని అన్నారు. ఇది శరీరం, మనస్సు, ఆత్మల మధ్య ఐక్యతను సాధించడానికి సహాయపడుతుందని, ఆధునిక జీవనశైలి వల్ల కలిగే ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం పొందడానికి యోగా ఒక గొప్ప సాధనంగా పని చేస్తుందని పేర్కొన్నారు. ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఈ వేడుకలు ప్రజల్లో యోగా పట్ల ఆసక్తిని పెంచి, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకునేలా ప్రొత్సహిస్తాయని శిక్షకులు, పిహెచ్‌సి వైద్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలు తెలుసుకొని, ఆరోగ్యవంతమైన ఆనందకరమైన జీవితాన్ని గడుపుతారని వైద్యులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి, ఆయుర్వేద వైద్యులు వెంకటేష్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఎఎన్‌ఎంలు యువకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టం సవరణపై ముస్లిల నిరసన

ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలో ముస్లీం మతపెద్దలు, నాయకులు వక్ఫ్ చట్టం సవరణపై పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నిరసన చేపట్టారు. జాతీయ జెండాలతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ముస్లీం మతపెద్దలు నాయకులు మాట్లాడుతూ ముస్లీంల ఆస్తుల రక్షణకై దేశ వ్యాప్తంగా మరింత గళమెత్తునుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాజ్ ఆలీ, సయ్యద్, మహమ్మద్ ఫయాజ్ అహ్మద్, మత పెద్దలు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీకి రంగం సిద్ధం

ప్రజాపక్షం/బోధన్ : సాలూరా మండలంలో 95శాతం ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి రాజీ మంజూష ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్య మొదటి రోజు పాఠశాల ప్రారంభం రోజు నుంచి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు.

# సన్నాల సాగుకై రైతుల సమాలోచన



ప్రజాపక్షం / నందిపేట్ : ప్రభుత్వం సన్నాలకు బోనస్‌గా 500 రూపాయలు ఇస్తామని చెప్పి ఈ రబీ సీజన్‌లో ఇంతవరకు ఇవ్వకపోవడంతో రైతులు ఆలోచనలో పడ్డారు. గత ఖరీఫ్‌లో పంట పైసలు వచ్చిన రెండురోజులకే బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమచేసింది. అప్పుడు రైతులు సంతోషం వ్యక్తం చేస్తు మొన్న యాసంగి ఎక్కువ విస్తీర్ణంలో సన్నాలు వేశారు. కానీ పంట అమ్ముడుపోయి నెలరోజులు అవుతున్నా ఇంతవరకు బోనస్ జాడలేదు. మంత్రులు బోనస్ ఇస్తామని పదే పదే చెప్పినా డబ్బుల జాడలేదు. అందుకే వరి సన్నాలు వేయాలా వద్దా ఆలోచనలో పడ్డారు. జిల్లాలో 5.36 లక్షల ఎకరాల సాగు భూమి ఉంటే ఇందులో చాలా మంది రైతులు సన్నాలే నారుపోశారు. బోధన్, బాన్సువాడ ఏరియాలో కొందరు రైతులు నాట్లు కూడా వేస్తున్నారు. ప్రభుత్వం బోనస్ ఇవ్వకున్నా బయట మార్కెట్లో అమ్ముకోవచ్చని ధైర్యం చేసి నాట్లు వేస్తున్నారు. ఇంకొన్ని మండలాల్లో రైతులు సమాలోచనలో పడ్డారు. సన్నాల కంటె దొడ్డు రకం వడ్లు దిగుబడి ఎక్కువ వస్తుంది, ఆ వైపు మొగ్గు చూపాల అన్న మీమాంసలో ఉన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడం ఏ రకం వేయాలని రైతులు సందిగ్ధం ఉన్నారు.

పోయిన ఖరీఫ్‌లో సన్నాలకు క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వడం వల్ల ఒక్క మన జిల్లాలోనే అదనంగా 250 కోట్ల రూపాయలు చెల్లించింది. అందుకే ప్రభుత్వం ఆలోచనలో పడ్డట్టు తెలుస్తుంది. రైతులు ఆశతో ఉన్న ఈ ఖరీఫ్‌లో సన్నాలు వేసేందుకే ముందుకు వస్తున్నట్టు విత్తనాల కొనుగోళ్లు చెబుతున్నాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకున్నా మార్కెట్లో సన్నాలకు డిమాండ్ ఉందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం నుంచి బోనస్ ప్రకటన కాస్త ఆలస్యం కావచ్చని వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల వద్ద

## 163 బిఎన్ఎస్ఎస్ అమలు

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ఎస్ఎస్‌సి అడ్వాన్సు సప్లమెంటరీ పరీక్షల సందర్భంగా జూన్ 3వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పరీక్షా కేంద్రాల సమీపంలో అండర్ సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేయబడుతుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడరాదని, నిషేదిత వస్తువులతో పరీక్షా కేంద్రాల వద్ద తిరుగవద్దని సూచించారు. పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్సు సెంటర్‌లను జూన్ 03 నుంచి జూన్ 13 వ తేదీ ఉదయం 8 గం॥ నుండి మధ్యాహ్నం 1 గం॥ వరకు మూసి ఉంచాలన్నారు. ఈ నిషేధిత ఉత్తర్వులు నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరి ధిలో జూన్ 3 నుంచి 13 వరకు అమలులో ఉంటాయని, కావున ప్రజలు గమనించి నిషేదిత ఆజ్ఞలు ఉల్లంఘించకుండా ఉండాలని తెలిపారు.

### సాయిబాబా ఆలయంలో

## ముగిసిన అన్నదాన కార్యక్రమం

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పేదలకు, వృద్ధులకు సాయిబాబా ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమం శనివారంతో ముగిసింది. నెలరోజుల పాటు నిరాటంకంగా కొన సాగింది. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ.. పేదవారికి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ప్రతి సంవత్సరం మే నెలలో నెలరోజుల పాటు నిర్వహిస్తామన్నారు. అన్నదానం చేయడమనేది తనకు దక్కిన అదృష్టమని పేర్కొన్నారు. బాబా ఆశీస్సులు తనపై ఉన్నందున ఇంతటి మహాత్కార్యం చేపట్టేందుకు అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎల్లవేళలా ముందుంటామన్నారు. ప్రతి గురువారం ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం కొనసాగుతూ ఉంటుందన్నారు. ముగ్గింపు కార్యక్రమానికి హాజరైన జడ్పీ మాజీ ఛైర్మన్ రజిత యాదవ్, ఎడపల్లి ఎంపీడీఓ మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వారిని ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మన్మోహన్ శాస్త్రీ, మాజీ సర్పంచ్ నాయుడు శంకర్, సెక్రెటరీ భాస్కర్ పాల్గొన్నారు.

### పాండురంగ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే

## బిగాల దంపతుల పూజలు



ప్రజాపక్షం/మాక్లూర్ : మాక్లూర్ మండల కేంద్రంలో శ్రీపాండురంగ స్వామి ఆలయ ద్వితీయ వార్షి కోత్సవం సందర్భంగా సతీ సమేతంగా ప్రత్యేక పూజలు మాజీ ఎమ్మెల్యే దంపతులు బిగాల గణేష్ నిర్వహించారు. మ ఆక్లూర్‌లో 2023లో బిగాల గనేష్ నిర్మించిన శ్రీ పాండురంగ స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ వీరహనుమాన్ ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వేదపండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణులకు గోదానం ఇచ్చారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదం, అన్నప్రసాదం అందజేశారు. 25వ వివాహ వార్సికోత్సవం సందర్భంగా వన వ్యవసాయ క్షేత్రంలో ఏకబిలం, కొబ్బరిమొక్కలను నాటారు.

## హనుమాన్ మందిరంలో అన్నదానం

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల అతి పురాతన హనుమాన్ మందిరం బాగుల హనుమాన్ మందిరంలో శనివారం అన్నదానం చేశారు. ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హనుమాన్ భక్తులు తెలిపారు. పురాతన హనుమాన్ మందిరానికి ప్రతి శనివారం అనేక మంది భక్తులు వచ్చి వారి వారి మొక్కులు తీర్చుకుంటున్నారన్నారు.

## బడా భీమ్‌గల్‌లో రెండు ఇళ్ళల్లో చోరీ

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండలంలోని బడా భీమ్‌గల్‌లో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు రెండిళ్ళో చోరీకి పాల్పడ్డ ఘటన చోటుచేసుకుంది.ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కాళ్లగడ్డ నర్సు తన ఇంటికి తాళంవేసి కోడుకు ఇంట్లో పడుకోంది, ఇంటికి తాళం ఉండటంతో దొంగలు చోరబడి ఇరవై వేల నగదు దోంగిలించారు.అదే గ్రామానికి చేందిన గున్నాల ఉమా ఇంట్లో చోరబడి పదివేల నగదును దోంగిలించారు.ఇరువురి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

### రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

## కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ తరపున రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ప్రారంభించగా రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు వివిధ శాఖలకు చెందిన సుమారు 60 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. తలసేమియా పేషెంట్ల కోసం రక్తదానం శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమణ్‌రెడ్డి, ప్రశాంత్, మహేష్, శ్రీనివాస్, రెడ్‌క్రాస్ బాధ్యులు ఆంజనేయులు, రాజశేఖర్ పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్

## బిల్లులు వెంటనే విడుదల చేయాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లోని బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రధాన కార్యదర్శి చక్రపాణి డిమాండ్ చేశారు. శనివారం ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు సుమారు 5 కోట్ల బకాయి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం గత 9, 10 తరగతులు అదేవిధంగా కోడిగుడ్ల బిల్లు రూ. 2 వేలు దానికి సంబంధించి బడ్జెట్ రిలీజ్ చేసి డబ్బులు లేక ఆపమన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయలని లేని పక్షంలో జూన్ 9న కలెక్టర్ కార్యాలయం ముట్టడి ఛలో నిజామాబాద్ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి హన్మాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు రమ్య పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకణాల్లో వ్యవసాయ,పోలీస్ శాఖా అధికారులు శనివారం నాడు ఉమ్మడి తనిఖీలు నిర్వహించారు.త్వరలో వ్యవసాయ పనులు ప్రారంబం కానున్న నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో స్టాకు,రిజిస్టారులను పరిశీలించారు. ఈ సందర్భగా అధికారలు మాట్లాడుతు విత్తనాలను విడిగా అమ్మవద్దని కేవలం ప్యాకేట్లలో మాత్రమే విక్రమించాలన్నారు.నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల కేసులు నమోదు చేస్తామని,ఎప్పటికప్పుడు స్టాక వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి లావన్య,ఎస్ఐ మహేష సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## దాబాలపై ఆకస్మిక దాడులు

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లో నడుస్తున్న దాబా, హోటల్, రెస్టారెంట్‌లపై శనివారం పోలీసు, అటవీశాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాబాలో కుందేల్ళు, దుప్పులు, నెమళ్ళు కోసం వండితే శిక్షకు చర్యలు ఉంటాయని వారు తెలిపారు. జంతువులకు హాని చేయవద్దని, నాన్ బెయిలెబుల్ కేసులుఉంటాయని హెచ్చరిస్తు యజమానులకు నోటీసులు ఇచ్చారు. నిలువ ఉన్న మాంసంను పరిశీలించి వారికి అవగాహన కల్పించారు. ఈ దాడులలో నందిపేట్ ఎస్ఐ చిరంజీవి, అటవీ శాఖ డిప్యూటి రెంజర్ సుధాకర్, రణ్వీర్, ఉత్తమ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.